

# విశాలాంధ్ర శ్రీకాకుళం

# కార్మిక హక్కుల రక్షణకై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

## మే డే కార్యక్రమంలో ఏఐటీయూసీ పిలుపు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రాణ త్యాగాలు, ఆత్మ బలిదానాల తో పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల రక్షణకు కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ నాయకులు పిలిపు నిచ్చారు. మేడే సందర్భంగా శ్రీకాకుళం మున్సిపల్ కార్యాలయం ముందు గురువారం మున్సిపల్ పారిశుధ్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తమిరి తిరుపతిరావులు పతాకా విష్కరణ చేశారు. మేడే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికులారా ఏకం కండి, పోరాడితే పోయేదేమి లేదు, బానిస సంకెళ్లు తప్పా అంటూ నినదించారు.అనంతరం జరిగిన సమావేశంలో అనపాన షణ్ముఖరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పలరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు తమిరి తిరుపతిరావులు మేడే ప్రముఖ్యత, కార్మిక వర్గ పోరాటాలు, సాధించుకున్న హక్కుల గురించి వివరించారు. వందేళ్ల పోరాటంలో ఏఐటీయూసీ కనీస వేతన చట్టం, 8 గంటల పని దినం, పెన్షన్, వారాంతపు సెలవులు వంటి అనేక చట్టాలు సాధించుకోవడం జరిగిందన్నారు. 1991 నుండి కార్మికులు, ఉద్యోగుల హక్కులపై దాడులు ఆరంభం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్.డి.ఏ.ఆధ్వర్యంలో కార్మికుల హక్కులను హరించుటకు పూనుకున్నాయన్నారు. నాలుగు లేబరు కోడ్లు వెంటనే రద్దు చేయాలని లేకుంటే కార్మిక వర్గం పోరాటల ఉధృతి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. 48 గంటల పని దినం బదులుగా 70 నుండి 90 గంటలు కార్మికులతో వెట్టి చాకిరీ చేయించి దోపిడీ చేయాలని పెట్టు బడిదారులు, పాలకులు కుట్ర పన్నుతు న్నారన్నారు. ఈ దుర్మార్గాన్ని కార్మిక వర్గం చైతన్యంతో తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు జె. గురుమూర్తి, ఎన్. పార్థసారథి, రసూల్, రామచంద్ర, మణి, రమణ, సీతమ్మ, సూర్య కళ, తిరుమలరావు, కూర్మారావు, సూపర్వైజర్ సంఘం అధ్యక్షులు ముద్దాడ. రామారావు, షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

**- సివిల్ సప్లైయి హమాలీల ఆధ్వర్యంలో...**

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో గల అరసవల్లి గోడౌన్ వద్ద హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ ///జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖరావు, సివిల్ సప్లైయి హమాలీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెంబూరు శ్రీమన్నారాయణ, ఏఐటీయూసీ నాయకులు తమిరి తిరుపతి రావులు మాట్లాడుతూ 1886 లో చికాగో నగరంలో జరిగిన కార్మిక వర్గ పోరాటం, మేడే 8 గంటల పని దినం సాధించుకున్న తీరు, దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం వివరించారు. సివిల్ సప్లైయి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిరంతర పోరాటం చేస్తుందని తెలిపారు. పెరిగిన కూలీ రేట్లు బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని కోరారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాదం వలన మరణించిన, అంగవైఖల్యం చెందిన కార్మిక కుటుంబాలకు పది లక్షలు పరిహారం అందించాలని, సహజ మరణం చెందిన కార్మిక కుటుంబాలకు ఐదు లక్షలు పరిహారం అందించాలని, కార్మికుల పిల్లలు చదువులకు ఆర్థిక సహాయం, కార్మిక కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యం, ఆడ పిల్లల వివాహానికి లక్ష రూపాయిలు పెళ్లి కానుక అందించాలని కోరారు. పని చేస్తూ మరణించిన కార్మిక కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని, పెండింగ్ పి.ఎఫ్.బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘ నాయకులు ఎస్.అసిరినాయుడు, బి.మహేశ్వర రావు, ఎస్. సత్యం, టి.వంశీ, ఏఐటీయూసీ నాయకులు దుర్గా రావు, చుక్క రాము, వెంకట రావు, ఉప్పాడ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే లక్ష్మి దియోటర్ వద్ద గల ముత్యాలమ్మ మార్కెట్, ఆర్.టి.సి కాంప్లెక్స్ వద్ద, పొట్టి శ్రీరాములు మార్కెట్ పాత బస్టాండ్, అరసవిల్లి సివిల్ సప్లై ఆఫీస్ వద్ద తదితర చోట్ల అరుణపతాకాలు ఆవిష్కరణలు జరిగాయి.

## శ్రామికుల చెమట చుక్కల్లో భగవంతుడు ఉన్నాడు..

### ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : మండలంలో యుబీ బీర్ ఫ్యాక్టరీ కార్మికులు ఏర్పాటు చేసిన ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలకు వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కార్మికుల పక్షాన పోరాడేందుకు, వారి హక్కుల పరిరక్షణ కోసం ఒక నాయకుడిగా ఎప్పుడూ సిద్ధంగానే ఉంటానని, మీకోసం మీ కుటుంబం కోసం పాటుపడాలని, మీ పిల్లల ఉన్నతి కోసం మంచి చదువులు చదివించాలని, కార్మిక సంక్షేమం కోసం ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేశారు. యూబి కార్మికుల పిల్లల కోసం 50శాతం రాయితీ తో ఎన్ఈఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ లో చదివించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి సురేష్, డీజీఎం ఆనందరావు, పిసిని జగన్నాథం నాయుడు, పిన్నింటి బానోజీ నాయుడు, బాలి శ్రీనివాసరావు, ఆకుల రవికుమార్, పైడయ్య రెడ్డి, వెలిచేటి సురేష్, మజ్జి వెంకటరమణ, గొర్లె శ్రీహరి పాల్గొన్నారు.

## ఘనంగా మే డే..అల్లినగరంలో చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని శ్యాంపిస్టన్స్, నాగార్జున అగ్రికెమ్, స్మార్ట్కెమ్, బాట్లింగ్ యూనిట్, భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే పతాకాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. తేజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎన్వీ రమణ, సీఐటీయూ నేతలు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. ఎచ్చెర్ల, మండలం అల్లినగరం జడ్పీ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థులకు చి త్రలేఖనం పోటీలు నిర్వహించారు. శ్రీకాకుళంకు చెందిన లోకనాథం ఆర్ట్ గ్యాలరీ తరపున విజేతలైన విద్యార్థులకు బహుమత లు అందజేస్తామని పాఠశాల హెచ్ఎం పార్థసారథి తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు నిర్వహించే ఈ శిక్షణా శిబిరాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని పాఠశాల డ్రాయింగ్ టీచర్ లోకనాథం శంకర్ ప్రకాష్ స్వామి కోరారు.

## కార్మికుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

### సీనియర్ సివిల్ జడ్జి బి.నిర్మల

విశాలాంధ్ర - టెక్కలి : కార్మికులు వారి కోసం రూపొందించబడిన హక్కులపై అవగాహన కలిగి వుండాలని సీనియర్ సివిల్ జడ్జి బి.నిర్మల అన్నారు. మండల కేంద్రంలో స్థానిక ఆర్టీసీ డిపో కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని, కార్మికులతో ఆమె న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులు యొక్క హక్కులు, కార్మికులు కోసం రూపొందించబడిన వివిధ చట్టాలు పై ఆమె అవగాహన కలిగించారు. కనీస వేతనం చట్టం, కార్మికులకు అందిస్తున్న వివిధ పథకాలు గురించి తెలియజేసారు. ఈ సదస్సులో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వి. అజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ పట్నాయక్, న్యాయ వాది పొట్నూరు ఆనందరావు, టెక్కలి టౌన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ కె. రాము, ఏపిఎస్ఆర్టిసి డిపో మేనేజర్ ఎన్. శ్రీనివాసరావు పారా లీగల్ వాలంటీర్స్ గోపాలకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే హక్కులు సాధ్యం : సీపీఐ నాయకులు చాపర సుందర్ లాల్

విశాలాంధ్ర - మందస : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని సిపిఐ రాష్ట్ర నాయకులు చాపర సుందర్ లాల్ పిలుపునిచ్చారు. గురువారం మందస కార్మికుల సమావేశపు భవనం ప్రాంగణంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలలో పాల్గొని పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్పోరేట్లు పెట్టుబడిదారులకు పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేస్తూ ప్రజలను వంచిస్తూ పాలన సాగిస్తున్నారని ఆయన విమర్శించారు ఎనిమిది గంటలు పని దినం పరిరక్షణకై పోరాడాలని పిలుపునిచ్చారు కార్మిక వర్గం పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలని కోరారు కనీస వేతనంతో పాటు సమాన పనికి సమాన వేతనం అమలుకై పోరాడాలని కోరారు దోపిడీ పాలకవర్గాలు ప్రభుత్వ రంగ సంస్థ లను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు పాలకవర్గాలు ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు ప్రజలు ప్రణాళిక బద్ధంగా దశాబ్దాలుగా నిర్మించు కున్న ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసి ప్రజల సంపదను పెట్టుబడిదారులకు సొంతం చేస్తున్నారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లండ వెంకట రావు కార్మిక సంఘాల కన్వీనర్ వివి రమణమూర్తి వివిధ కార్మిక సంఘాల నాయకులు బి సాంబమూర్తి ,ఎస్ బాలరాజు ,రేగి ప్రసాదరావు, ఎన్ మల్లేశ్వరరావు ,శంకరరావు మాట్లాడారు ఈ మేడే వేడుకలలో మహేంద్ర ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ,చండేశ్వర టైలర్ల సంఘం ,కలువమ్మ ట్రక్కర్స్ యూనియన్ ,గిరిజన సమాఖ్య ,లగేజీ ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం, బస్ యూనియన్ తదితరసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**బహడపల్లి గ్రామంలో :** గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బహడపల్లి సహకారంతో విద్యార్థులకు మేడే సందర్భంగా 30 రోజులు పాటు వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ వేసవి శిక్షణ శిబిరానికి 60 మంది విద్యార్థులు హాజరయ్యారనీ, సబ్జెక్టు నిపుణులైనటువంటి సాలిన. రామారావు, దాసరి ఈశ్వరరావులు కెమిస్ట్రీ, ఫిజిక్స్ సబ్జెక్టులు బోధించడానికి వస్తున్నారని, ఈ సదా అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని నిర్వాహకులు తెలియజేశారు. విద్యార్థులకి గణిత పరిక్రియలపై పట్టు సాధించడానికి పసుపురెడ్డి కాంతారావు, సాలిన. శ్రీహర్ష, శాలిన. శిరీష గణితం బోధించనున్నారనీ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభ్యసన ప్రక్రియ మెరుగుపరచడానికి 15 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా బోధించడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. 30 రోజుల శిక్షణ కార్యక్రమం అనంతరం టాలెంట్ టెస్ట్ నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈగల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులపై బేసిక్స్ నేర్చుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సాలిన ఉమాపతి,మాజీ ఎంపీటీసీ సభ్యులు సాలిన.మాధవరావు, క్యాషియర్ రాపాక. కేశవరావు, సాలిన. జానకిరావు, కర్రి లక్ష్మీనారాయణ, పాలిన దేవరాజు, జోగారావు, ఉపాధ్యాయులు సార.భాస్కరరావు, కుత్తుం ప్రకాష్ రావు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**అంబుగాం గ్రామంలో :** మే డే సందర్భంగా గురువారం మందస మండలం అంబుగాం లో నవోదయ భవానీ నిర్మాణ కార్మికుల సంఘం మరియు ప్రగతిశీల కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో మే డే కార్యక్రమం కార్మికుల భవనం లో జరిగింది ముందుగా కార్మిక సంఘం జండాను అధ్యక్షుడు బల్ల మాధవరావు మరియు దేవదా నారాయణమూర్తి ఆవిష్కరించారు అనంతరం అంబుగాం గ్రామంలో కార్మికులు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కార్మిక సంఘం భవనంలో దేవదా నారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ లో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కోత ధర్మారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్త గా పెట్టిన నాలుగు లేబర్ కోడ్ల వలన కార్మికుల పరిస్థితి చాలా ఇబ్బందిగా తయారు అయిందని కనీస వేతనం రూ. 178 నిర్ణయి%శీ%చడం దారుణమని, కార్మికుల సంఘం పెట్టుకొని హక్కు లేకపోవడం దుర్మార్గమని సరళీకృత ఆర్థిక విధానాలు వలన అన్ని రంగాలలో గల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా భవాని నిర్మాణ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కలించాలని, కనీస వేతనం 6000 ఇవ్వాలని,జీడి కొబ్బరి కి మద్దతు ధర ఇవ్వాలని ,, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటు కరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎమ్ నుండి దుర్యోధనుడు, సిఐటీసి నుండి సోమ నాథం నల్ల హడ్డి మాస్టర్. మామిడి గోపాల్, బల్ల దానయ్య, పొందురు వరలక్ష్మి, మజ్జి శివ కేశవరావు, తోట గోపాల్ దేవదా హేమారాజు, సిందిరి తాతారావు జుత్తు పాపారావు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర విశాఖపట్నం



# కార్మికులు పోరాడి సాధించిన హక్కుల పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలను నిర్వహించాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : కేంద్రం లో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికులందరూ ఐక్యమై ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని కార్మికులను కోరారు. ప్రపంచ కార్మికుల పర్వ దినమైన మేడే సందర్భంగా గురువారం ఇసుకతోట జంక్షన్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఎర్రజెండాను ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886లో చికాగో నగరం లో కార్మికులు తమ హక్కుల సాధన కోసం తుపాకీ గుండ్లకు ఎదురేగి పోరాడి,కార్మికులు ఆనాడు ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్నారని,ఆనాడు పోలీసులు జరిపిన కాల్పుల్లో చనిపోయిన కార్మికుల రక్తం నుండి పుట్టిందే ఎర్రజెండా అని అన్నారు. 140 సంవత్సరాల చరిత్ర ఎర్రజెండాకు వున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థలు కార్మికుల హక్కులను హరిస్తూ,చట్టాలను తమ చుట్టాలుగా మార్చుకొని ఇంకా అదనంగా కార్మికుల శ్రమను దోపిడీ చేయడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని అన్నారు. 44 కార్మిక చట్టాలు ను నాలుగు కోట్లు గా కేంద్ర ప్రభుత్వం మార్చిందని అవి పెట్టుబడిదారులకు ఉయ్యాలగా. కార్మిక వర్గానికి వృత్తాలు గా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తామని సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు చట్ట ప్రకారం సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచారని సంవత్సరకాలం పూర్తయిన ఈరోజు వరకు రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు విషయంలో ఎటువంటి నిర్ణయం చేయకుండా కార్మికులు కు ఇచ్చిన మాటను గాలికి వదిలేసారని అన్నారు . ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం.ఏఐటీయూసీ నాయకులు గుడివాడ రాము సూరిబాబు నాగభూషణం కలిశెట్టి భాస్కర్ నాయుడు గండ్రెడ్డి సతీష్ . నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

## 8 గంటలు పని దినాలకు తూట్లు

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవిఎస్ఎన్

విశాలాంధ్ర - మల్కాపురం : 139వ మే డే గురువారం కోరమండల్ గేట్ వద్ద విశాఖపట్నం కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మరియు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జెండాను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మికులందరికీ మేడే శు భాకాంక్షలు తెలియజేశారు. ఎర్ర జెండాకు ఎంతో ఘనత ఉన్నదని అప్పట్లో పని దినాలు ఉండేవి కాదని కార్మికుల శ్రమ దోపిడీ అయ్యేదని ఎన్నో సమస్యలు ఎదుర్కొన వారిని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆవేదన నుంచి పుట్టిందే ఈ మేడే అని వారి శాఖ ఫలమే ఈ మేడే అన్నాడు ఎర్రజెండా ఎన్నో త్యాగాలు పోరాటాలు ఉద్యమాలు ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి సంపాదించుకు న్నదని రోజులో 8 గంటలు పని దినాన్ని సాధించారని నేటి పాలకులు దానికి తూట్లు పొడుస్తున్నారని ఎన్డీఏ ప్రభుత్వాలు కార్మికుల లేబర్ చట్టాలను కార్మికులకు కనీస వేతనాలను సక్రమముగా చేయటం లేదు కార్మికులందరూ ఏకతాటిగా ఉండాలని మన హక్కులను మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కాంట్రాక్ట్ కార్మిక నాయకులు పాల్గొన్నారు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు, జిల్లా సమితి సభ్యులు గండి అప్పారావు, హిందుస్థాన్ సిప్ యార్డ్ నాయకులు బి.హరినాథ్, మధుసూదన్‌రావు, సిహెచ్ మాధవరావు, ఎన్వి త్రినాథ్ డి.గోపి, క్రాంతి, తిరుపతి, కోరమండల్ కాంటాక్ట్ లేబర్ యూనియన్ ప్రకాష్ శేఖర్ కొండబాబు, వర్మ, రామారావు తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా కాకరలోవ మరియు సింధియా జంక్షన్ న్యూ కాలనీ, మల్కాపురం, శ్రీహరిపురం, కోరమండల్ గేట్ ముందు ఏఐటియుసి పతాకం, సీపీఐ పతాకంలను ఎగురవేసి మే డే శుభాకాంక్షలు ప్రజలందరికీ తెలియజేయడం జరిగింది.

## ప్రభుత్వ రంగ పరిశ్రమల నిర్వీర్యం తగదు : స్టాలిన్

విశాలాంధ్ర - గాజువాక : కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే ప్రభుత్వ రంగ పరిశ్రమలు నిర్వీర్యమ వుతున్నాయని సిపిఐ రాష్ట్ర సమితి కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏ.జె .స్టాలిన్ అన్నారు. 139 వ మేడే దినోత్సవ వేడుకలు గాజువాక, పెద గంట్యాడ, చిన గంట్యాడ, పెద గంట్యాడ కూడలి, జీవి ఎంసి మున్సిపల్ కార్యాలయం, గంగవరం లలో జరిగాయి. వేడుకలకు స్టాలిన్ ముఖ్య అతిథిగా హాజరై మేడే జెండాలను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుసితూ కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి ఈ పదకొండేళ్లలో దేశం అన్ని రంగాల్లో పూర్తిగా విఫల మయ్యిందని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలను ముమ్మరం చేసిందని అన్నారు. 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను కాల రాసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలోలో సీపీఐ నాయకులు ఎల్లెటీ శ్రీనివాస్, జి.ఆనంద్, కె.అచ్యుత రావు, పి.దుర్గారావు, ఏ.మసేన్‌రావు, కృష్ణ, గణేష్, దేముళ్ళు, రమణయ్య, చీకటి శ్రీనివాస్, అప్పల రెడ్డి, నందికి తాతా రావు, చిన్నారావు, కె.పోతయ, పల్లే టి పోలయ్య, వై.నందన్న, యర బాల అయ్యప్ప, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.వనజాక్షి, పిల్లా పద్మ, అప్పా రీ శ్రీలక్ష్మి , విష్ణు మూర్తి, ఎస్వి సుబ్బారావు, బాపయ్య, ధనుంజయ్ రావు, తాతా రావు పాల్గొన్నారు. పెద గంట్యాడలో వై.దేముళ్లు, పెదగంట్యాడ కూడలిలో ఏ.జె. స్టాలిన్, చినగంట్యాడలో ధనుంజయ రావు, మున్సిపల్ కార్యాలయం వద్ద ఏ.జె స్టాలిన్ మే డే పతాకాలను ఆవిష్కరించారు.

## సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పెందుర్తి ఏరియా నాయకులు మేడే వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. జీవీఎంసీ 97 వార్డు గిరి ప్రసాద్ నగర్, బర్నన్ నగర్, పెందుర్తి, వేపగుంట తదితర ప్రాంతాల్లో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శ్రీనివాస రావు సిపిఐ జెండాను ఆవిష్కరించి కార్మిక సోదరులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఎనిమిది గంటల పని వేళలు, సమాన పనికి సమాన వేతనం, తదితర కార్మికుల హక్కుల కోసం 1886 మే 1న చికాగోలో జరిగిన భారీ ప్రదర్శన మే డేకు పునాది అని పేర్కొన్నారు. ఆనాడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాటం చేసి తమ హక్కులను సాధించుకున్నారని తెలిపారు. ఆనాటి పోరాటాలకు స్ఫూర్తిగా ప్రతి ఏటా మే ఒకటిన ప్రపంచవ్యాప్తంగా కార్మిక దినోత్సవం జరుపుకుంటున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎన్. అసిరి నాయుడు, రాము, రమణ, అన్నపూర్ణ, దుర్గారావు, అరుణ, పరశురాం, అనురాధ, సహా పెద్ద సంఖ్యలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హక్కుల సాధనలో రాజీలేని పోరు : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - గాజువాక : కార్మికుల హక్కుల సాధనలో ఏ.ఐ.టి.యూసి రాజీలేని పోరు సాగిస్తోందని ఉక్కు ఏ.ఐ.టియూసి ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ అన్నారు. 139వ మే దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఉక్కు మెయిన్ గేటు వద్ద ఆదినారాయణ మేడే పతాకాన్ని ఆవిష్కరించారు. స్టీల్ ఏ.ఐ.టియూసి అధ్యక్షుడు కె.ఎస్ ఎన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలను ముమ్మరం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఉక్కు నగరం శాఖ కార్యదర్శి తాండ్ర కనక రాజు, నాయకులు డొక్కా నర్సింగరావు, కడిమి రాజ బాబు, పి.పెద్ది రాజు, మంత్రి రవి పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మికుల అక్రమ తొలగింపును అడ్డుకుంటాం

విశాలాంధ్ర - గాజువాక : మేడే స్ఫూర్తితో విశాఖ ఉక్కులో కాంట్రాక్టు కార్మికుల అక్రమ తొల గింపును అడ్డుకుంటామని ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యుడు డాక్టర్ బూసి వెంకట రావు అన్నారు. 139వ మే దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉక్కు లేబర్ గేటు వద్ద జరిగిన కార్యక్రమంలో పరిశ్రమను, తమ ఉద్యోగాలను కాపాడుకోవడానికి మేడే స్ఫూర్తితో పోరాటం ఉధృతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వెంకటరావు మాట్లాడుతూ అర్ధంతరంగా వేల సంఖ్యలో కార్మికుల తొలగింపుకు యాజమాన్యం కుట్రలు పన్నుతోందని, మెడికల్ టెస్టులు, ఆఫ్ లైన్ పాస్‌లు అలవెన్సులు నిలిపివేతలతో స్టీల్ కాంట్రాక్టు లేబర్లను మానసిక వత్తిడి యాజమాన్యం గురి చేస్తుందని ఈ భయ పెట్టే పద్ధతి మాను కోవాలని హెచ్చరించారు. కార్మికుల తొలగింపునకు స్వస్తి చెప్పి నిలిపి వేసి ఆపేసిన అలవెన్సులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విశాఖ జిల్లా సమితి సభ్యుడు చుక్కా శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పిలక అప్పల రెడ్డి, జీ తిరుపతి రావు, సూర్యారావు, సారధి, మూర మహేశ్, లగు పూర్తి, తుఫాన్ బిరువా, తులసి, చిన తల్లి పాల్గొన్నారు.

## మధురవాడలో ఘనంగా మే డే వేడుకలు

విశాలాంధ్ర - మధురవాడ : కార్మికుల దినోత్సవం మే డే నుమధురవాడిలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మధురవాడ సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద మధురవాడ కార్యదర్శి వి సత్యనారాయణ అరుణ పతాకాన్న ఎగరవేయగా, జడ్పీహెచ్ హైస్కూల్ వద్ద ముఠా కార్మిక మేస్త్రి ఎం.బంగారయ్య ఏఐటియుసి జెండాని, నగరంపాలెం లో సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు వి అప్పలకొండ , శివశక్తి నగర్ లో బి కేశవయ్య, మల్లయ్య పాలెం లో కొల్లి రావులమ్మ అరుణ పతాకాలనేగర వేశారు. ఈ కార్యక్రమాల సందర్భంగా సీపీఐ పార్టీ మధురవాడ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను కాలు రాస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి కార్మికుల హక్కులను హరిస్తూ, జాతీయ బ్యాంకులను, విశాఖ స్టీల్ ప్లాంట్ వంటి సంస్థలను ప్రైవేట్ పరం చేయటం ద్వారా ప్రజల ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఇక జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి లేబర్ కార్డులను ఆపేశారు, భవన నిర్మాణ కార్మికులు ఇన్సూరెన్స్ లేబర్ ఆఫీస్ ద్వారా చేసుకుని అవకాశాన్ని పూర్తిగా తోలగించారు. ఇప్పటికైనా యధావిధిగా భవనిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్ కార్డులను కొనసాగించాలని రాష్ట్రముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పెంట పిల్లి కాంతమ్మ, మహేష్, ఎంఏ బేగం, ఏఐటియుసి నాయకులు అప్పలరాజు, రమణ, పైడ్రాజు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు

విశాలాంధ్ర - తగరపువలస : గురువారం తగరపువలస జి ఆర్ భవనంలో మేడే సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు కొండ పు ఈశ్వరరావు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు జిల్లా నరసింహులు మేడే జెండాను ఎగరవేసినారు ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా పుట్టి 100 సంవత్సరాలు ఈ మేడే మనమందరం జరుపుకోవడం చాలా గొప్ప విషయమని ఈ ఎర్రజెండా కింద అనేక కార్మిక హక్కులు తీసుకురావడం జరిగిందని ఆయన తెలియజేసినారు అలాగే ఈ మేడే పండుగ 100 సంవత్సరాలు కమ్యూనిస్టు పార్టీ పూర్తి అయిన సందర్భంలో వచ్చినటువంటి మేడే కార్మికులందరికీ పండగ దినం హక్కుల దినంగా మనం అందరం సంతోషించదగ్గ విషయం పూర్వం రోజుల్లో కార్మికుల్ని చాలా అమానుషంగా రోజంతా పనులు చేయించి వెట్టి చాకిరీలాగా చేయించుకునే రాజ్యముకువేత్తలు గాని భూస్వాములు గాని కార్మికులు చేత చేయించేవారు. సరైన పరిపాలన అందించి లౌకిక ప్రజాస్వామ్యం సోషలిజం ఒకటే ఈ దేశానికి సరైన మార్గం అని తెలియజేసినారు.


**CHANGE OF NAME**

I, **TOMMANDRU JYOTHI BABU** (NEW NAME), S/O THOMMANDRU KRUPAVARAM PREVIOUSLY CALLED **THOMMANDRU JYOTHI BABU** (OLD NAME), RESIDENT OF, DO.NO.1-97, CHINTHALA PALEM, KOTHA VALASA, PENDURTI, VISAKHA PATNAM, ANDHRA PRADESH, 531173, NOW CHANGED MY NAME FROM **THOMMANDRU JYOTHI BABU** (OLD NAME ) TO **TOMMANDRU JYOTHI BABU** (NEW NAME ), HENCE FORTH I WILL BE CALLED AS TOMMANDRU JYOTHI BABU (NEW NAME) FOR ALL PURPOSE.

## చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - తగరపువలస : కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి సేవా కార్యక్రమంలో భాగంగా, వేసవి ఉపసమనం పొందెందుకు చలివేంద్రం (మజ్జిగ) గురువారం, స్థానిక చిన్నబజార్, డచ్ రోడ్ నందు, భీమిలి ఎస్సై హరీష్ చేతుల మీదుగా, ప్రారంభించ బడినదని, ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియ జేశారు. ఈ కార్య క్రమం వేసవి అంతా ఉంటుందని శ్రీరామ్ తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించండి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వామనమూర్తి కార్మికులకు పిలుపు...

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ప్రపంచ కార్మిక దినోత్సవం 139 మే దే ను తేదీ ఒకటి ఐదు 2025 ఉదయం 10 గంటలకు ద్వారకానగర్ టీఎస్ఆర్ కాంప్లెక్స్ వద్ద ఆటో డ్రైవర్లు చిల్లరవర్తికలు ఘనంగా నిర్వహించారు వరుణ్ మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు సహకారంతో వెయ్యిమందికి సరఫరా చాక్లెట్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జీ వామనమూర్తి, జె.వి ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబులు అధికారులకు వచ్చిన తర్వాత డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ నిత్య సర్ వస్తువుల ధరలు భారీగా పెంచి పేద కార్మికుల కడుపులు కొడుతున్నాయని మండిపడ్డారు. పెంచిన ధరలు వెంటనే తగ్గించి కార్మిక వర్గానికి ఆహార భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లు చిల్లర్వతలకి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని

కోరారు. డ్రైవర్లకు పీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని ప్రమాదకరంగా ఉన్న జీవోలు 21 31 రద్దు చేయాలని, డ్రైవర్లకు వాహన మిత్ర 15000 వెంటనే విడుదల చేయాలని, చిల్లర వార్త జోన్లు కట్టించువాలని ఫోటో గుర్తింపు కార్డులో ముద్ర లోన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే 20న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను ఆటో డ్రైవర్లు చిల్లర వర్తికులు పాల్గొని ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి కృష్ణ యు శివాజీ శ్రీను శేషు నాయుడు సలీం బి అప్పలరాజు గోపి తదితరులు పాల్గొన్నారు.

**రుషి కొండలో :** రుషి బీచ్ లో చిల్లర వర్కులు ఫోటోగ్రాఫర్స్ 139 మే దే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశాఖ జిల్లా ఫుట్ పాత్ అండ్ తోపుడు బండ్లు కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి వామన మూర్తి పాల్గొని మాట్లాడుతూ చిల్లర వర్తకులకు ఫోటోగ్రాఫర్లకు రాష్ట్ర ప్రభుత్వం టూరిజం డిపార్ట్మెంట్ ద్వారా ఫోటో ఐడెంటి కార్డులు ఇవ్వాలని, చిల్లర వర్త్ ఫోటోగ్రాఫర్లకు సంక్షేమ బోర్డు చేయాలని, ముద్రణాల్లోనూ ఇచ్చి వారి కుటుంబాలు ఆదుకోవాలని విశాఖ వీఎంఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ గారు రుషికొండ బీచ్ చిల్లర వర్తికల్ కు ఆకు పేషెంట్ సర్టిఫికెట్లు వెంటనే మంజూరు చేయాలని, సామాజిక భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 139 మేడేను పోరాట దినంగా పాటించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మే 24 దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రజలు కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాలకు కళ్ళు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘం అధ్యక్షులు కోదండ రాము చంద్రావు గణేషు జి ఎల్లాజీ పి అమర్ రమేష్ జి శ్రీను జి రామారావు జి మంగ సావిత్రి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## భర్త ఆచూకీ కోసం మహిళ ఫిర్యాదు

విశాలాంధ్ర - విశాఖపట్నం : మహారాణి పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జోగి పేట ప్రాంతానికి చెందిన నక్క దీపిక తన భర్త చిట్టిబాబు ఈనెల 23న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను అమ్మగారింట్లో ఉండమని చెప్పి బయటకు వెళ్లారని, ఆ తర్వాత ఇప్పటివరకు తిరిగి ఇంటికి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. బంధువులు స్నేహితులు ఇళ్లల్లో వెతికిన ఫలితం లేక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె వెల్ల డించారు. చిట్టి బాబు మద్దిలపాలెంలో ఓ బార్‌లో పని చేస్తున్న సమయంలో క్రికెట్ బెట్టింగులు ఆడి 5 లక్షల రూపాయలు పోగొట్టుకున్నారని, అప్పు తీర్చలేక ఇంటి నుండి బయటకు వెళ్లిపోయారేమో అని దీపిక ఫిర్యాదులో తెలియ జేశారు. దీపిక ఫిర్యాదు మేరకు మేరకు మహా రాణిపేట సిఐ మాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్‌కు అప్పగించారు. చిట్టిబాబు ఆచూకీ తెలిసిన వారు మహారాణిపేట పోలీసులకు తెలియజేయాలని హెచ్‌సి ప్రకాష్ కోరారు.

## జనసేన సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర - పెందుర్తి : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల ఐడి కార్డులను ఆ పార్టీ విశాఖ ఉమ్మడి రూరల్ జిల్లా అధ్యక్షుడు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గురువారం కార్యకర్తలకు పంపిణీ చేశారు. సుజాతనగర్ కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 2024వ సంవత్సరంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న జన సైనికులకు, పార్టీ కేంద్ర కార్యాలయం నుండి విచ్చేసిన ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రమేష్ బాబు పంపిణీ చేశారు. జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదులో రెండవ స్థానంలో నియోజకవర్గాన్ని ఉంచినందుకు ప్రతి ఒక్క కార్యకర్తకు, జన సైనికులకు వీర మహిళలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బల్రెడ్డి రామకృష్ణ, బొంతకాళ్ల పద్మా, డి బి ఎల్ నాయుడు, చింతకాయల సుజాత ముత్యాల, పిన్నింటి పార్వతి, అయితే సింహాచలం నాయుడు, కంచిపాటి మధు, ఆదిబాబు, దల్ల రాము నాయుడు, మోటూరు సన్యాసినాయుడు , కర్రీ కనకరాజు, మజ్జి సూరిబాబు, పిల్లా జగన్మోహన్, ఊరుకోటి లక్కీ గోవింద్, తనకాలా శ్రీను , సబ్బవరపు రవి, ఆర్ఎస్ నాయుడు, కొరుపోలు రామానాయుడు, ఇందల అశోక్, నేటిపల్లి మహేష్, ఐటీ కోఆర్డినేటర్ లక్ష్మీపతి, రాపర్తి కిషోర్, నాగసుధ తదితరులు పాల్గొన్నారు.

## సి.ఈ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ స్థానిక ఎం.ఎస్.టి.ఎల్‌లో సి.ఇ (సివిలియన్ ఎంప్లాయిస్) యూనియన్ మేడే వేడుకలు ఘనంగా జరుపు కుంది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉద్యో గులు ఉత్సాహంగా పాల్గొన్నారు, కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం. మే డే కార్మికుల ఐక్యత, పోరాటా లకు నిదర్శనంగా నిలుస్తుంది. కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత వరకు శ్రమదోపిడీ సర్వసాధారణం. కార్మిక చట్టాలను పారిశ్రామిక రంగం లో అమలు కోసం పోరాటం అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలక వర్గాలు బహుళజాతి కం పెనీలకు హామీలిస్తూ దేశం లోకి స్వాగతిస్తున్నాయి. అ సంఘటిత రంగంలో అయితే ఇది మరింతగా విస్తరిం చింది. ప్రభుత్వాలు కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్ విధానంలోనూ కా ర్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదు. కార్యక్రమంలో జిడిబి సంజీవ రెడ్డి, యూనియన్ మాజీ అధ్యక్షుడు పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కామ్. ఈశ్వర్‌రావు, యూనియన్ మాజీ అధ్యక్షుడు ఎ.సునీల్, యూనియన్ అధ్యక్షుడు గౌరవ్ కుమార్ ప్రజాపతి, ప్రధాన కార్యదర్శి యూనియన్ కార్మిక వర్గం యొక్క ఐక్యత, సామరస్యం, శాశ్వత స్ఫూర్తిని సూచించే ప్రత్యేక భోజనంతో కార్యక్రమం ముగిసింది.

## ఏఐఎంటిసి మెంబర్‌గా రాంబాబు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆల్ ఇండియా మోటర్ ట్రాన్స్పోర్ట్ కాంగ్రెస్ మెంబర్‌గా బి.రాంబాబు ఎన్నికయ్యారు. ఈ నెల 28న హిమాచల్ ప్రదేశ్ కుషాలీలో ఆలిండియా మోటార్స్ ట్రాన్స్పోర్ట్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుండి మోటర్ ట్రాన్స్పోర్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు. అనందపురం మండలం, సొంట్యాం పంచాయితీ మిందివానిపాలెం గ్రామానికి చెందిన బోడసింగు. రాంబాబు మణికంఠ లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ హిమాచల్ ప్రదేశ్ లో జరిగిన సమావేశంలో కేంద్ర రవాణా శాఖ మంత్రి హర్ష మల్హోత్ర, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుకేంద్ర సింగ్ తదితరులు పాల్గొన్నారన్నారు. ఈ సమావేశంలో జీఎస్టీ, టోల్ టాక్స్ తదితర అంశాలపై చర్చ జరిగిందన్నారు. మోటర్ ట్రాన్స్పోర్ట్‌లో ముఖ్యంగా పార్కింగ్ ప్లేస్, టోల్ ట్యాక్స్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తగ్గించాలని తదితర రాష్ట్ర వ్యాప్తంగా లారీ మోటర్ ట్రాన్స్పోర్ట్ యజమానుల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తమపై నమ్మకముతో బాధ్యతలు అప్పగించిన ఏఐఎంటిసి ప్రెసిడెంట్ హరీష్ సబర్వాల్, వైస్ ప్రెసిడెంట్ వైవి ఈశ్వరరావు,ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మే 20న అఖిల భారత సమ్మెను విజయవంతం చేయండి : సిఐటియు

విశాలాంధ్ర - పెందుర్తి : మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకోసం ఉద్యమానికి కార్మికవర్గం సిద్ధం కావాలని, అందుకు మే20న అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి జగన్ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా గురువారం పెందుర్తి రైతు బజార్ సిఐటియు ఆఫీస్ నుండి సుజాత నగర్ వరకు సిఐటియు పెందుర్తి జోన్ కమిటీ ప్రదర్శన చేపట్టింది. ముందుగా సిఐటియు సీనియర్ నాయకులు కే.అప్పలనాయుడు జండా ఆవిష్కరణ చేశారు.

## భాషా పరిజ్ఞానం వల్ల మరిన్ని విషయాలను తెలుసుకోగలం

విశాలాంధ్ర - మల్కాపురం : ఆంగ్ల భాషా పరిజ్ఞానం వల్ల మరిన్ని విషయాలను తెలుసుకోగలమని, తద్వారా విజ్ఞానాన్ని విస్తృతపరచుకోగలమని యువజన నాయకులు బాల అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో గురువారం ఆయన స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ప్రారంభించి మాట్లాడుతూ - ఇంగ్లీషు నేర్చుకోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని, ప్రపంచ జ్ఞానం పెరుగుతుందని అన్నారు. సులభమైన పద్ధతిలో ఇంగ్లీషును ఎలా నేర్చుకోవాలో ఆయన బాలలకు సవివరంగా తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ మాట్లాడుతూ- స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వీటిని నిర్వహించడానికి స్థానిక యువకులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. అనంతరం నాట్యంలో, యోగాలో బాలలకు శిక్షణ కొనసాగించారు. కార్యక్రమంలో శేషు, జాతీయ సేవా పథక వాలంటీర్లు, స్థానిక గ్రంథాలయ పాఠకులు, బాలలు పాల్గొన్నారు.

## ఆరిలోవలో ఎనిమిది సెంటర్లలో ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ : మేడే సందర్భంగా ఆరిలోవలోని అనేక ప్రాంతాలలో మేడే ఉత్సవాలు సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ రెహమాన్ మాట్లాడుతూ మే 20న సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల హక్కుల సాధన కోసం దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలువు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు ఏ.దేవుదమ్మ, ఆరిలోవ ఏరియా కార్యదర్శి కె.లక్ష్మణరావు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.కాసుబాబు, బి.పుష్పలత, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఏ.సందీప్, ప్రజానాట్య మండలి నాయకులు బి.చిరంజీవి, ఏ.రవి, నారాయణ, రమణ, బి.రాజు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర - ఆనందపురం : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ -3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అనందపురం 33/11 కేవీ మండల కేంద్రంలో హెడ్ క్వార్టర్ మెయింటినెన్స్ కొరకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మండలంలో వేములవలస, అనందపురం ఎస్సీ బీసీ కాలనీ, బీపీ కల్లాల్ రోడ్ ,సత్య కల్యాణి అపార్ట్మెంట్, తదితర ప్రాంతాలకు గృహ వినియోగదారులకు పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ మండల. అప్పలనాయుడు తెలిపారు.

## కార్మికుల హక్కులకై 20న సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - విశాఖ : సీతమ్మధార అల్లూరి విగ్రహం వద్ద ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పడాల గోవింద్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉండి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, 20న జరిగే సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎన్ మధు రెడ్డి, బోర రమణ, వెంకటేష్, శ్రీను, సూరిబాబు, అప్పన్న, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యార్థులకు ఏయులో మెరుగైన సదుపాయాలు

విశాలాంధ్ర - విశాఖపట్నం : విదేశీ విద్యార్థులకు ఆంధ్రా యూనివర్సిటీలో మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామని, విద్యార్థుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామని వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ. ఎన్ ధనుంజయ రావు పేర్కొన్నారు. ఘనా దేశానికి చెందిన ఇవాన్ ఓబేంగ్ లార్టెయ్ ఏయులో ఎంబిఏ ఫస్ట్ ఇయర్ విద్యార్థి బుధవారం వేకువ జామున అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఢిల్లీ లోని ఘనా దేశానికి చెందిన ఎంబసీ నుంచి కాన్సులర్ అండ్ వెల్ఫేర్ ఫస్ట్ సెక్రటరీ జీన్ అసంటెవా ఓడురో గురువారం ఆంధ్రా యూనివర్సిటీకి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె ఘనా విద్యార్థుల తో మాట్లాడారు. అనంతరం ఇవాన్ ఓబేంగ్ లార్టెయ్ మృతికి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ కార్యక్రమం లో చీఫ్ వార్డెన్ యుగంధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 32 సెంటర్లలో మే డే వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ : నగరంలోని 32 సెంటర్లలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. జీవీఎంసీ గాంధీ పార్కు వద్ద బట్టలు వ్యాపారుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఏఐటీయూసీ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర సమితి సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి జెండా ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం, ఎనిమిది గంటలు పని దినం కోసం చికాగో నగరంలో పెద్ద ఎత్తున కార్మికులకు పోరాటం చేశారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి కార్పొరేటర్ సంస్థల యజమానులకు అనుకూలంగా కార్మికులకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, అసంఘటిత సంఘటిత రంగ కార్మికుల హక్కుల సాధన కోసం 20న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగనుందని తెలిపారు. ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్. రహిమాన్, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. కాసుబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాత్రపల్లి చంద్రశేఖర్, భీంపల్లి రాము, సుంకర. నగేష్, శ్రీను, ఎన్.నాగభూషణం, కె. లక్ష్మణరావు, శివాజీ, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ ఘటనలో గాయపడిన కార్మికుడిని పరామర్శించిన విశాఖ ఎంపీ శ్రీభరత్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ నిన్న విశాఖ స్టీల్ ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్ హౌస్‌లో పైప్ మార్చే పనుల క్రమంలో గ్యాస్ లీక్ కావడంతో అస్వస్థతకు గురైన వెంకటేశ్వరరావు ని గురువారం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో సందర్శించి పరామర్శించారు.వైద్యుల నుండి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్న ఎంపీ , కుటుంబ సభ్యులను ఆత్మవిశ్వాసంతో ఉండమని కోరారు. అవసరమైన అన్ని సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, "జరిగిన ఘటనపై పూర్తి వివరాలను సేకరించాను. సంబంధిత అధికారులతో మాట్లాడి బాధ్యులను గుర్తించడమేగాక, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకునేలా చూస్తాను. ప్రతి కార్మికుడి ప్రాణం విలువైనది. భద్రతా ప్రమాణాలు అనుసరించడంలో ఎలాంటి నిర్లక్ష్యం కూడా సహించం." అని అన్నారు. పరిశ్రమల్లో నిర్వహణ పనుల సమయంలో భద్రతా నియమాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఆయన సూచించారు.

## ఆంధ్రుల కల నిజం అవుతోంది : టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్రులు కన్న కలలు నిజమవుతున్నాయని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. గురువారం జిల్లా టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు అమరావతి నిర్మాణ పనులు ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా పున ప్రారంభం అవుతున్నాయన్నారు. అమరావతి అద్భుత రాజధాని చంద్రబాబు సారథ్యంలో నిర్మిస్తున్నారన్నారు. పూర్తి గ్రీన్ సిటీగా అమరావతి రూపుదిద్దుకుంటుందన్నారు. సోలార్ విద్యుత్ వినియోగంతో ఈ నగరం విరాలజిల్లుతుందన్నారు. ప్రపంచంలో ఉత్తమ నగరంగా అమరావతి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2028 నాటికి నిర్మాణ పనులు పూర్తి అవుతాయన్నారు. సుమారు లక్ష కోట్లు రూపాయలు తో అద్భుత నగరం ఆవిష్కృతం అవబోతుందని అన్నారు. గడిచిన ఐదేళ్లలో జగన్ అమరావతి పై విషం కక్కారు. ఐదేళ్లలో కనీసం ఒక్క ఇటుక పెట్ట లేదు, నిర్మాణ భవనలు అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. అక్కడ మెటీరియల్ ను దొంగలను ఉసి గొల్పి దొంగతనాలు చేయించారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానులు పేరుతో మూడు ప్రాంతాల్లో చిచ్చు రేపారు.అందుకే 2024 ఎన్నికల్లో మూడు రాజధానులు పేరు ఎత్తినందుకు జగన్మోహన్ రెడ్డికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారు అని పేర్కొన్నారు. కేంద్ర సహకారంతో రాష్ట్రం డబుల్ ఇంజిన్ స్పీడ్ తో ముందుకు పోతోందని అన్నారు. సమావేశంలో జోన్ 1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు తమ్మినేని మోహన్, ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి జయరాజ్ జాన్ పాల్గొన్నారు.

## స్టాక్ బ్రోకింగ్‌లో 25 సంవత్సరాలను వేడుక జరుపుకుంటున్న హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారతదేశంలోని ప్రముఖ స్టాక్ బ్రోకర్లలో ఒకటైన హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్, స్టాక్ బ్రోకింగ్ పరిశ్రమలో తమ 25వ వార్షికోత్సవాన్ని వైభవంగా జరుపుకుంటుంది. సంవత్సరాలుగా, కంపెనీ భారతదేశంలోని మొట్టమొదటి సాంప్రదాయ స్టాక్ బ్రోకింగ్ సంస్థలలో ఒకటి గా ఆవిర్భవించటం నుంచి ఆవిష్కరణ ద్వారా శక్తి పొందిన డిజిటల్-ఫస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌గా రూపాంతరం చెందింది. ఈ ప్రయాణంలో, హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ టెక్నాలజీ మరియు కస్టమర్ అనుభవంలో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టింది, ఇన్వెస్ట్‌రైట్ యాప్ మరియు యువ, డిజిటల్‌గా అవగాహన ఉన్న పెట్టుబడిదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన మొబైల్-ఫస్ట్ డిస్కౌంట్ బ్రోకింగ్ ప్లాట్‌ఫామ్. హెచ్‌డిఎఫ్ సి స్కై ప్రారంభించడం ద్వారా ఇది ఉదహరించబడింది. 2000 సంవత్సరంలో కార్యకలాపాలు ప్రారంభించబడినప్పటి నుండి, హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ అద్భుతమైన వృద్ధిని సాధించింది, నిరంతరం కొత్త మైలురాళ్లను చేరుకుంది. కంపెనీ బ్రోకరేజ్ ఆదాయం రూ. 1,260 కోట్లకు పెరిగింది, ఇది కంపెనీ మొదట ప్రారంభమైనప్పుడు దాదాపు రూ.3.5 కోట్ల నుండి పోల్చి చూస్తే గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. అదేవిధంగా, మొత్తం ఆదాయం అద్భుతమైన వృద్ధిని కనబరిచింది, 25 సంవత్సరాల క్రితం రూ.7.7 కోట్లతో పోలిస్తే, ఆర్థిక సంవత్సరాన్ని రూ.3,265 కోట్లతో ముగించింది. సంస్థ దాని బాటమ్ లైన్‌లో గణనీయమైన మరియు స్థిరమైన మెరుగుదలను సాధించింది, పన్ను తర్వాత లాభం రూ. 1,125 కోట్ల రికార్డు స్థాయికి చేరుకుంది మరియు షేరుకు ఆదాయం (ఈపీఎస్) ఆల్-టైమ్ గరిష్ట స్థాయి 638కి చేరుకుంది. గత 25 సంవత్సరాలుగా మొత్తం కస్టమర్ బేస్ క్రమంగా పెరిగింది, ఇప్పుడు 6.8 మిలియన్లకు చేరుకుంది. హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ వృద్ధి కథలో కస్టమర్ కేంద్రీకృతం ఒక ప్రధాన అంశంగా మారింది.

## మండలంలో మే డే ఉత్సవాలు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలంలోని పలుచోట్ల కార్మిక దినోత్సవ సందర్భంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఐద్వా, మిడ్డి మిల్స్,ముఠా కార్మికులు పాల్గొని ఆనందపురం కూడలి, మహాత్మా గాంధీ పూలు మార్కెట్ లో జండా ఎగరవేశారు. మే డే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికులారా ఏకం కండి, అంటూ కార్మికులు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాలు కె.నాగరాణి, మాట్లాడారు. రాబోయే కాలం లో కార్మిక కోడ్ లకు వ్యతిరేకంగా 8 గంటల పని హక్కు కోసం కార్మిక పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. దోపిడీ రహిత సమాజం కోసం మే డే స్ఫూర్తితో కార్మికులు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ని శంకర్, లక్ష్మి ,నాగరాణి ,కృష్ణ చారి పాల్గొన్నారు అనందపురం బ్రిడ్జి కింద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కె .అప్పల రాము జెండా ఆవిష్కరించారు. బొడ్డపాలెం కామ్రేడ్ రమేష్ భవనం వద్ద ప్రముఖ ఆయుర్వేద నిపుణులు వీరన్న జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మికులు శివశంకర్, అప్పలరాము, శరథచంద్ర, అప్పలనాయుడు, అప్పారావు, కృష్ణ చారి,మిడ్డి మిల్స్ కార్మికురాలు ఓ.ప్రమీల, బొడ్డపాలెం గ్రామంలో కె.కృష్ణ, మార్కెట్ ఆశీలు కాంట్రాక్టర్ పతివాడ గోపి, శంకర్, రమణ అమ్మాజీ, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సాల్వ్ ఫర్ టుమారో 2025' ను ప్రారంభించిన సామ్‌సంగ్ ఇండియా

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ తన సామ్‌సంగ్ 'సాల్వ్ ఫర్ టుమారో' కార్యక్రమం నాల్గవ ఎడిషన్‌ను ఆవిష్కరించింది. ఇది సాంకే తికతను ఉపయోగించుకోవడం ద్వారా సమాజంలోని కొన్ని ముఖ్యమైన సవాళ్లను పరిష్కరించడానికి విద్యా ర్థులను వినూత్న పరిష్కారాలను రూపొందించడానికి ప్రేరేపించడానికి రూపొందించబడిన దేశవ్యాప్త పోటీ. సామ్‌సంగ్ 'సాల్వ్ ఫర్ టుమారో 2025' మొదటి నాలుగు విజేత జట్లకు వారి ప్రాజెక్టుల ఇంక్యుబేషన్‌కు మద్దతు ఇవ్వడానికి రూ.1 కోటి అందిస్తుంది. అలాగే సామ్‌సంగ్ ఉన్నతాధికారులు, ఐఐటీ ఢిల్లీ అధ్యాపకుల నుండి ఆచరణాత్మక నమూనా తయారీలో మద్దతు, ఇన్వెస్టర్ల సంబంధాలు, నిపుణుల మార్గదర్శకత్వం లభిస్తాయి. ఈ విధమైన గుర్తింపు అనేది పోటీలో రాణించడమే కాకుండా సమస్యలను అధిగమించే పరిష్కారాలను పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను చాటిచెబుతుంది. అంతిమంగా భారతదేశం అంతటా కమ్యూనిటీ లను రూపొందించడంలో కీలక పాత్ర పోషించే ఉన్నతస్థాయి, సుస్థిర వెంచర్‌లుగా అభివృద్ధి చెందుతుంది. ఆరు నెలల పాటు కొనసాగే ఈ కార్యక్రమం, 14-22 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులను వ్యక్తులు లేదా సమూహాలుగా వారి సాంకేతిక ఆలోచనలను సమర్పించాల్సిందిగా ఆహ్వానిస్తోంది. ఈ సంవత్సరం, పాల్గొనేవారు నాలుగు కీలక ఇతివృత్తాలలో పరిష్కారాలను రూపొందించాల్సి ఉంటుంది.

# పదివేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసాం : ఏపీఈపీడీసీఎల్ సీఎం.డీ పృథ్వీతేజ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని వినియోగదారులకు పదివేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి సరికొత్త రికార్డు సృష్టించామని సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో సబ్సిడీపై గ్రిడ్ కనెక్టెడ్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను అందిస్తున్న పీఎం సూర్యఘర్ పథకానికి ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ గృహ వినియోగదారుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తుందని సీఎండీ తెలిపారు.ఇప్పటివరకు 33,556 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన పదివేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను గృహ వినియోగదారులకు ఏర్పాటు చేసామన్నారు. తద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి 77 కోట్ల రూపాయలు సెంట్రల్ ఫైనాన్స్ అసిస్టెన్స్ (సబ్సిడీ) ని వినియోగదారులకు లబ్ది చేకూరిందన్నారు. ఇందులో శ్రీకాకుళం జిల్లాలో 1066 మంది వినియోగదారులకు 3282 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్లు, పార్వతీపురం మన్యం 135 మందికి 414 కిలోవాట్లు, విజయనగరం 935 మందికి 2955 కిలోవాట్లు, విశాఖపట్నం 1501 మందికి 5588 కిలోవాట్లు, అనకాపల్లి 757 మందికి 2378 కిలోవాట్లు, అల్లూరి సీతారామరాజు అరుగురికి 22 కిలోవాట్లు, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ 561 మందికి 1812 కిలోవాట్లు, కాకినాడ 1139 మందికి 4036 కిలోవాట్లు, తూర్పుగోదావరి 1199 మందికి 4099 కిలోవాట్లు, పశ్చిమగోదావరి 1228 మందికి 4090 కిలోవాట్లు, ఏలూరు 1473 మందికి 4877 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్లను నిర్మించామని వివరించారు. ఈ పథకాన్ని వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ ఇంటి మిద్దెపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొని విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకొనే అవకాశాన్ని వినియోగించు కోవాలని వినియోగ దారులందరికి సీఎండీ విజ్ఞప్తి చేసారు. ఈ పథకంలో భాగంగా ఒక కిలోవాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకోవాలనుకొనే వినియోగదారులు తమ ఇంటి పైకప్పుపై కనీసం 100 చదరపు అడుగుల స్థలం కలిగి ఉండాలన్నారు. ఒక కిలోవాట్ సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొన్నవారికి 30,000 రూపాయలు, 2 కిలోవాట్లకు 60 వేలు, 3 కిలోవాట్లకు గరిష్టంగా 78,000 రూపాయల వరకు సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. 3 కిలోవాట్లు ఏర్పాటు చేసుకొన్న ఇంటికి నెలకు కనీసం 360 యూనిట్ల వరకు ఉత్పత్తి అవుతుందని, ఇంటి అవసరాలకు వాడుకోగా మిగిలిన అదనపు విద్యుత్‌ను విద్యుత్ సంస్థకు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చన్నారు. ఈ పథకంలో భాగంగా సున్నా బిల్లింగ్ వచ్చిన వినియోగదారులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ ఖర్చులతో ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవాలకు ఆహ్వానించి సత్కరించిందని తెలిపారు. అపార్టుమెంట్లలోని కామన్ సర్వీస్ కు ఉన్న కాంట్రాక్టు లోడుకు అనుగుణంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. 500 కిలోవాట్ల వరకు కిలోవాట్ కు 18,000 రూపాయల చొప్పున సబ్సిడీ అందిస్తున్నామన్నారు. సోలార్ ప్లాంట్లు ఏర్పాటుచేసుకొనేందుకు ఈఎంఐ పద్ధతిలో చెల్లించేందుకు అతి తక్కువ వడ్డీకి బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. ఇందుకోసం వినియోగదారులు PMSURYAGHAR పోర్టల్‌లో దరఖాస్తు చేసుకొని, అందులో ఎంపానల్ అయిన 347 మంది వెండర్స్ లో తమకు నచ్చిన వారివద్ద నుంచి సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుకు గానీ, నెట్ మీటర్ కోసం గానీ ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని స్పష్టం చేసారు. మరిన్ని వివరాలకు www.apeasternpower.com వెబ్ సైట్‌ను సందర్శించ వచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పీఎం సూర్యఘర్ పథకాన్ని వినియోగదారులకు చేరువ చేసేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ సీఎండీ అభినందనలు తెలిపారు.

## విశాఖ పార్లమెంటు సభ్యులను కలిసిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం మే 1బీ మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి విశాఖ పార్లమెంటు సభ్యులు శ్రీకర్ భరత్ ను పార్లమెంట్ సభ్యులు క్యాంపు కార్యాలయంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు గురువారం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందించి విశాఖ నగర అభివృద్ధి కై జీవీఎంసీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు విశాఖ నగర అభివృద్ధికి, నగర సుందరీకరణకు జీవీఎంసీకి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇస్తూ నగర మేయర్‌గా ఆదర్శ పూరితమైన పరిపాలనను జీవీఎంసీ ద్వారా ఈ విశాఖ నగరానికి అందించాలని కోరుతూ మేయర్‌ను పార్లమెంట్ సభ్యులు అభినందించారు.

## ఔట్‌సోర్సింగ్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్‌పై పరిశోధనకుగాను బొటుకు రమేష్ బాబుకు డాక్టరేట్

విశాలాంధ్ర - విశాఖపట్నం : ఏయూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లా కళాశాలలో పిహెచ్‌డి విద్యార్థి అయిన బొటుకు రమేష్ బాబుకు "ఔట్‌సోర్సింగ్ ఉపాధి: భారత రాజ్యాంగం మరియు పారిశ్రామిక న్యాయ శాస్త్రానికి విరుద్ధం" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆంధ్రా విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీని ప్రకటించింది. పరిశోధనకు కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.విజయ లక్ష్మి గారు గైడ్ మరియు రీసెర్చ్ డైరెక్టర్ గా మార్గనిర్దేశం చేశారు. వీరి పరిశోధన ప్రభుత్వ రంగ మరియు ప్రభుత్వ నిధులతో పనిచేసే సంస్థలలోని కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్స్ ఉద్యోగుల స్థితిగతులపై దృష్టి సారించింది, అనుభవపూర్వక అధ్యయనం ద్వారా ఈ ఉద్యోగులు తరచుగా యజమానులచే తీవ్రంగా దోపిడీ చేయబడుతున్నారని, చట్టబద్ధమైన ప్రయోజనాలు మరియు సామాజిక రక్షణను పొందలేకపోతున్నారని గుర్తించింది. అవుట్‌సోర్సింగ్ పద్ధతిపై నియామకం ఉద్యోగుల మరియు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల జీవితాలకు హానికరమని, వారి జీవించే హక్కు మరియు గౌరవాన్ని దెబ్బతీస్తుందని అధ్యయనం వెల్లడించింది. ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ తరచుగా ఒక మోసపూరితమైనదని, కార్మికులను దోపిడీ చేస్తుందని మరియు వారికి సరైనప్రయోజనాలను నిరాకరిస్తుందని న్యాయవ్యవస్థ ఎత్తి చూపిందని అధ్యయనం వెల్లడించింది. కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు చేయడానికి, కనీస వేతనాలు, సకాలంలో వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, ఆరోగ్యం, వైకల్యం మరియు వృద్ధాప్యకాలంలో రక్షణను పరిరక్షించే చట్టాలు ఉన్నప్పటికీ, ఎంతోమంది ఉద్యోగులకు ఈ నిబంధనలు అందుబాటులో లేవని అధ్యయనం పేర్కొంది. ఈ ఉద్యోగులు సమాన అర్హతలు కలిగి ఉన్నప్పటికీ, ఒకే విధమైన పనిచేస్తున్నప్పటికీ జీతాలలోను మరియు సౌకర్యాలలోను రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చినపుడు ఎంతో వివక్షకు గురవుతున్నట్లు ఈ అధ్యయనంలో వెల్లడైంది. పరిశోధనా సంస్థలలో రెగ్యులర్లు ఉద్యోగులకు అందిస్తున్న సంస్థాగత డిస్పెన్సరీ, ఉచిత రవాణా సౌకర్యాలు, రిస్క్ అలవెన్స్‌కు వీరికి అర్హత లేదు. మహిళా కార్మికులను వారి ప్రసూతి కాలంలో తొలగించే సందర్భాలు ఉన్నాయి. ఈ విధానం ద్వారా ఉద్యోగాలలో రిజర్వేషన్స్ కలిగిన ఎస్ సి, ఎస్ టీ, బీసీ, వికలాంగులు, మహిళలు అవకాశాలు కోల్పోతున్నారని, రాజ్యాంగం వారికి ప్రసాదించిన హక్కులు నిర్వీర్యమయ్యే పరిస్థితి వారి పురోగతికి అవరోధం వాటిల్లే ప్రమాదముందని ఉందని అధ్యయనం వెల్లడించింది. అంతేకాకుండా చట్టబద్ధంగా ఏర్పడిన పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి వ్యవస్థల ద్వారా నియామకాలు తక్కువ అయ్యాయని, అవి ప్రాధాన్యత కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని అధ్యయనం పేర్కొంది. అవుట్‌సోర్సింగ్ వ్యవస్థ రాజ్యాంగం మరియు కాంట్రాక్ట్ లేబర్ (నియంత్రణ మరియు రద్దు) ( చట్టం) నిబంధనలకు విరుద్ధమని పరిశోధన తేల్చింది. కార్మికులపై దాని ప్రతికూల ప్రభావం మరియు రాజ్యాంగ మరియు చట్టపరమైన నిబంధనల ఉల్లంఘన దృష్ట్యా, అవుట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని పరిశోధన సూచించింది. తాత్కాలిక ఉద్యోగుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన చట్టబద్ధమైన విధానాలు మరియు నిబంధనలను సక్రమంగా అమలు చేసేలా చూసుకోవడానికి ఒక బలమైన యంత్రాంగాన్ని అధ్యయనం సూచించింది. జీవించే హక్కులో పని హక్కు అంతర్భాగం అని అధ్యయనం వెల్లడించింది.

## ప్రాథమిక విద్యకు బాల్యం పాఠశాలలు పునాది కావాలి

### నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విశాఖపట్నం : ప్రాథమిక విద్యకు జీవీఎంసీ బాల్యం పాఠశాలలు పునాది కావాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబరు లో బాల్యం విద్యా కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న బాల్యం ఆధ్యాపకులు, బాల్యం సూపర్ వైజర్ల తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, 2025-26 విద్యా సంవత్సరంనకు సంబంధించి జీవీఎంసీ బాల్యం విద్యా కేంద్రాలలో నమోదుశాతాన్ని పెంచేలా ఈ వేసవి సెలవులలో ప్రణాళికలను చేపట్టాలని ఆదేశించారు. బాల్యం విద్యా కేంద్రాలలో ఉన్నతమయిన పూర్వ ప్రాథమిక విద్య అందిస్తూ తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి తరగతి లో పిల్లలను చేర్పించేలా విద్యార్థినీ, విద్యార్థులను సంసిద్ధం చేయాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 3 నుంచి 5 సంవత్సరాల విధ్యార్థులకు ఉత్తమమయిన మరియు ఆకర్షితమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించే విధంగా బాల్యం విద్యా కేంద్రాలు పని చేయాలన్నారు. అలాగే పిల్లలు బాల్యం కేంద్రం లో చేర్పించేందుకు ప్రభుత్వం వారికి కల్పించిన మౌళిక సదుపాయాలు తల్లిదండ్రులకు వివరిస్తూ అవగాహన కల్పించాలని ఆదేశించారు. బాల్యం విద్యార్థినీ విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా విద్యను బోధించాలని బాల్యం విద్యా కేంద్రాల యొక్క పని తీరు ప్రైవేటు కాన్వెంట్ల కంటే మెరుగుగా ఉండాలని, బాల్యం కేంద్రాలను స్వయంగా సందర్శన చేస్తానని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల్యం విద్యా కేంద్రాలలో నమోదు శాతం పెంచేందుకు గాను, బాల్యం విద్యా కేంద్రాలలో ఉచితంగా అందించే విద్య మరియు ఇతర సౌకర్యాల వివరములతో కూడిన "కరపత్రం" ను ఆవిష్కరించి, సంబందిత రికార్డులను సిబ్బందికి మేయర్ అందించారు. ఈ కార్యక్రమంలో జి.వి.యం.సి అదనపు కమీషనర్ ఎస్.ఎస్. వర్మ, బాల్యం విద్యా పథకం ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ మోహన్ కుమార్ ఆవుపాటి, బాల్యం విద్యా కేంద్రాలలో పనిచేసే బాల్యం అధ్యాపకులు, మరియు బాల్యం సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ : ఈ రోజు పెదగంట్యాడ మే డే సందర్భంగా సిఐటియు ఆఫీస్ దగ్గర మేడే జెండా ను డి వెంకట్రావు గారు ఆవిష్కరించారు. స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ జనరల్ సెక్రెటరీ నమ్మి రమణ మాట్లాడుతూ ప్రపంచ కార్మికులు పండుగ దినం మేడే. స్వతంత్రం మనకు వచ్చిన దగ్గరనుంచి ప్రభుత్వాలు 44 పాత చట్టాలు తీసి నాలుగు చట్టాలు చేసింది. ప్రభుత్వం చట్టాలు నాలుగు చట్టాలు విభజించి కార్మికులు పొట్ట కొడుతుంది. ఎన్నో పోరాటాలు చేసి 12 గంటలు పని దినాన్ని ఎనిమిది గంటలు సాధించుకుందాం మే నెల 20వ తారీఖున కార్మిక చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చారు. కార్మికులందరు జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము పెదగంట్యాడ సిడబ్ల్యుసి దగ్గర ఆటో స్టాండ్ మేడే జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కనితి అప్పలరాజు మాట్లాడుతూ కార్మికులు అందరికీ మేడే శుభాకాంక్షలు తెలుపుతూ ఎన్నో పోరాటాలు చేసి మన హక్కులు సాధించుకున్నా ప్రభుత్వాలు 44 చట్టాలు నాలుగు చట్టాలుగా తయారుచేసింది. దానికి వ్యతిరేకంగా మే నెల 20 ఆల్ ఇండియా కార్మిక సంఘాలు పిలుపుమేరకు సమ్మె ను అన్ని రంగాల కార్మికులు జయప్రదం చేయాలనీ ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాముడు, పాల వెంకయ్య, శ్రీనివాస్, బిఎస్ ప్రసాద్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తు వలన జరిగిన ప్రమాదంపై రాజకీయమా...?

విశాలాంధ్ర - తగరపువలస : ఉత్తరాంధ్ర జిల్లాల్లో మంగళవారం కురిసిన భారీ వర్షాలకు, ఈదురు గాలులకు సింహాచలం కొండమీద గోడకూలి పలువురు మరణించిన ఘటనలో పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి నీచ రాజకీయాలు చేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. అనుకోకుండా జరిగిన పకృతి విపత్తు వలన 7గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణిస్తే మానవతా దృక్లదంతో స్పందించి ఆదుకోవలసింది పోయి రాజకీయ లబ్ధికోసం అధికార పార్టీపై విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులతో కలసి వెళ్లి ప్రమాదంలో మరణించిన, గాయపడిన కుటుంబాలకు అండగా ఉండి సహాయక చర్యలు చేపట్టారని అన్నారు. మెరుగైన వైద్యం చేయించే విధంగా తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. మరణించిన కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షలు తక్షణ సాయం అందించారని అన్నారు. ఇలాంటి సమయంలో మానవతా దృక్పదంతో భాధిత కుటుంబాలను ఆదుకోవలసింది పోయి నీచ, నికృష్ట రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఓడిన తర్వాత బెంగళూరుకే పరిమితమయ్యారని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఎన్నో దుర్ఘటనలు జరిగినా ఏనాడు తాడేపల్లి ప్యాలస్ ను విడిచిపెట్టి బయటకు రాలేదని, కానీ నేడు ఆ లెగ్ బయటపెడితే చాలు రాష్ట్రంలో ఏదో ఒక అలజడి సృష్టిస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా కచ్చులూరు బోటు ప్రమాదంలో 47 మంది, రుయా ఆసుపత్రిలో అక్షిజన్ అందక 11 మంది, విశాఖలో ఎల్ జి పాలిమర్స్ ఘటనలో 12 మంది, జంగారెడ్డి గూడెంలో నాటుసారా తాగి 46 మంది, ప్రకాశం జిల్లా పామూరులో శానిటైజర్ తాగి 13 మంది, అన్నమయ్య డ్యామ్ ఘటనలో 37 మంది, విశాఖలో క్రెన్ కుప్పకూలి 11 మంది చనిపోతే ఎన్నిసార్లు పరామర్శకు వచ్చి భాధితులకు అండగా ఉన్నారో సమాధానం చెప్పాలని గంటా నూకరాజు డిమాండ్ చేసారు. అప్పుడు జరిగిన సంఘటనలకు ఎందుకు బాధ్యత వహించలేదని ప్రశ్నించారు. తుపానులు, వరదలు వచ్చినా కనీసం స్పందించలేదని అన్నారు. 2022 లో వచ్చిన తుపానులు, వరదలు కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. అవి ఎక్కడ ఇచ్చారో మీకు తెలుసా..? అని అడిగారు. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే 70 లక్షల పరిహారం అందిస్తామని కాకమ్మ కబుర్లు చెబితే నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. సింహాద్రి అప్పన్న చందనోత్సవం సమయంలో అనుకోకుండా జరిగిన సంఘటనపై వికృత చేష్టలకు పోవొద్దని అన్నారు. మానవత్వం ఉంటే బాధితులకు అండగా ఉండండి లేదంటే సహాయక చర్యల్లో పాల్గొని సేవలు అందిస్తున్న వారిని అభినందించండి అని గంటా నూకరాజు అన్నారు.

## సింహాచలం డిపో మేనేజర్‌గా శరత్‌బాబు

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ సింహాచలం డిపో ఇంచార్జ్ మేనేజర్‌గా ఎస్.శరత్ బాబు బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత డిపో మేనేజర్ రాజశేఖర్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్‌గా ఉన్నత పదవి రావటంతో విశాఖ 1కు బదిలీ అయ్యారు.

## మొల్లివానిపాలెంలో విద్యుత్ పునరుద్ధరణ

విశాలాంధ్ర - పెదగంట్యాడ : 75వ వార్డులో వర్షం కారణంగా విద్యుత్ వైర్లు తెగిపోవడంతో నిన్న రాత్రి నుండి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భారీ గాలుల కారణంగా విద్యుత్ వైర్లు తెగిపోవడంతో నిన్న రాత్రి నుండి కొన్ని ఇళ్లకు విద్యుత్ సరఫరా లేదని దృష్టికి తీసుకురాబడింది. వెంటనే ఏపిఈపిడిసిఎల్ విభాగ బృందాన్ని అప్రమత్తం చేసి, ఇబ్బందులకు కారణమవుతున్న చెట్లను తొలగించి విద్యుత్ సమస్యను పరిష్కరించారు. త్వరిత చర్యకు ఏపిఈపిడిసికి పులి లక్ష్మీ బాయి రమణ రెడ్డి ధన్యవాదాలు తెలియజేసారు.

## మెడికల్ అండ్ హెల్త్ డిప్యూటీ డైరెక్టర్ రమణమూర్తి బాధ్యతలు స్వీకరణ...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం లో ఉన్న మెడికల్ అండ్ హెల్త్ రీజినల్ డైరెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతపై కర్నూలు మెడికల్ కళాశాల స్టాటస్టిక్ కల్ అధికారిగా పనిచేస్తూ బదిలీపై వచ్చి గురు వారం ఎన్ వి ఎస్ రమణ మూర్తి బాధ్యతలు చేపట్టారు. రమణమూర్తి జీవీఎంసీలోస్టాటిస్కల్ అధికారిగా 2014 నుంచి 2022 వరకు సమర్ధవంతంగా పనిచేశారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాలు సామాన్య ప్రజలకు అందించడంలో సులభతర పద్ధతులను ఆయనే ప్రవేశపెట్టి మెరుగైన రీతిలో ప్రజలకు సౌలభ్యంగా అందించడంలో విశేష కృషి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేసే విశాఖ లో జీవీఎంసీలో స్టాటస్టిక్స్ అధికారిగా కేవలం అందించారు. ఇప్పుడు ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల పరిధిలో ఉన్న ఆర్ డీ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ హోదాలో విధులు నిర్వహించనున్నారు.

## బానిసలుగా మార్చే లేబరు కోడ్లు రద్దుకై పోరాడుదాం : ఐయఫ్‌టియు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబరు కోడ్లు రద్దుకై పోరాడుదాం అనే పిలుపుతో ఐ యఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం 139 వ మేడే ర్యాలీనీ,సభను ను నిర్వహించారు.కంచర పాలెం మెట్టు నుండి ర్యాలీ ప్రారంభమై ఫ్లై ఓవర్ మీదుగా జ్ఞానాపురం జె యన్ యన్ యు ఆర్ యం కాలనీ వరకు జరిగింది. ర్యాలీలో కార్మికులందరికీ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, అసంఘటిత కార్మికులందరికి సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, బి ఓ సి బోర్డుని పునరుద్ధరించి, చట్టంలో పేర్కొన్న సౌకర్యాలు కల్పించాలని, ఆటో మోటార్ హమాలి రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి ఇ యస్ ఐ, పి యఫ్, పెన్షన్, బోనస్ లు వర్తింపు చేయాలని, స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలని కార్మికులు నినదించారు. ఐ యఫ్ టి యు

విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు యం. తిరుపతి రావు మేడే సభకు అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో ఆరెస్సెస్,బిజెపిలు పాలన ప్రారంభమైన దగ్గర నుండి కార్మిక హక్కుల పైన, ప్రజల హక్కుల పైన దాడి తీవ్రమైందన్నారు. కార్మిక చట్టాల రద్దు చేసి, లేబరు కోడ్లను తేవడం, వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్లకు అప్పజెప్పాలని నిరంతరం ప్రయత్నిసున్నదన్నారు. ఆదివాసీలను అంతమొందించి అడవులను కార్పొరేట్లకు అప్ప జెప్పడానికి మావోయిస్టులపై చట్టవిరుద్ధంగా యుద్ధం చేస్తున్నదని, వెంటనే యుద్ధాన్ని ఆపి శాంతి చర్చలు కేంద్ర ప్రభుత్వం జరపాలని డిమాండ్ చేశారు. ఈ సభలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు యం. లక్ష్మి, న్యాయవాది యస్. సురేష్, యం యన్ యస్ యస్ పూర్వ అధ్యక్షులు కె రవి, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఏడుకొండలు మాట్లాడారు. అరుణోదయ కళాకారులు మేడే నుద్దేశించి పడిన పాటలు ఉత్తేజ పరిచాయి.

## 29వ వార్డులో జనసేన సభ్యత్వ ఐడి కార్డులు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సుదూర ఆలోచనతో జనసేన పార్టీ క్రియాశీలకు సభ్యత్వం నమోదు కార్య క్రమంలో భాగంగా సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఐడి కార్డ్ రావడం విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం లో వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాల మేరకు 29వ వార్డు జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీ సభ్యత్వం చేసుకున్న ప్రతి ఒక్కరికి కూడా ఐడి కార్డుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ క్రియాశీలక సభ్యత్వం పొందే ప్రతి ఒక్కరికి కూడా ప్రమాద జీవిత బీమా కూడా అందించే గొప్ప ప్రయత్నం చేస్తున్నారని దీని ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా చాలామంది లబ్ధి చేకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు జనసేన నాయకులు, కార్యకర్తలు, క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.